# జిల్లా ఉమ్మడి పరీక్షల నిర్వహణ సంస్థ, పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు

## త్రైమాసిక పరీక్షల కాలనిర్ణయ పట్టిక

ఫోన్:- 08812-226667

(ఆర్.సి.నెం.: 43/యస్.యస్.ఎ/ఎ3/2014, తేది: 13-10-2014 సంచాలకులు, సర్వశిక్షా అభియాన్, ఆంధ్రప్రదేశ్ వారి ఉత్తర్వుల ప్రకారం)

## కాలనిర్ణయ పట్టిక

ఆర్.సి.నెం.3/డి.సి.ఇ.బి/2014, తేది:- 20 -09-2014

| రోజు / తేది | ఉదయం<br>ఉదయం గం.9.30 నుండి గం.12.30 వరకు | | మధ్యాహ్నం<br>మధ్యాహ్నం గం.2.00 నుండి గం.5.00 వరకు | |
|---|---|---|---|---|
| | 6 మరియు 8వ తరగతులు | 10వ తరగతి | 7 మరియు 9వ తరగతులు | 10వ తరగతి |
| 07-10-2014 మంగళవారం | ఎం.ఎల్ సంస్కృతము, కాంపోజిట్ సంస్కృతము. 9 వ తరగతికి వృత్తి విద్య | ———— | ఎం.ఎల్ సంస్కృతము, కాంపోజిట్ సంస్కృతము. 8వ తరగతికి వృత్తి విద్య | వృత్తి విద్య, ఎం.ఎల్ సంస్కృతము పేపరు-1 |
| 08-10-2014 బుధవారం | తెలుగు, కాంపోజిట్ తెలుగు | తెలుగు పేపరు -1 కాంపోజిట్ తెలుగు | తెలుగు, కాంపోజిట్ తెలుగు | తెలుగు పేపరు-2, కాంపోజిట్ సంస్కృతం, ఎం.ఎల్ సంస్కృతము పేపరు-2 |
| 09-10-2014 గురువారం | ద్వితీయ భాష హిందీ | ద్వితీయ భాష హిందీ | ద్వితీయ భాష హిందీ | ................... |
| 10-10-2014 శుక్రవారం | తృతీయ భాష ఆంగ్లము 8వ తరగతికి ఆంగ్లము పేపరు -1 | తృతీయభాష ఆంగ్లము పేపరు -1 9వ తరగతికి ఆంగ్లము పేపరు -1 | తృతీయ భాష ఆంగ్లము 9వ తరగతికి ఆంగ్లము పేపరు -2 | తృతీయ భాష ఆంగ్లము పేపరు-2 8వ తరగతికి ఆంగ్లము పేపరు-2 |
| 11-10-2014 శనివారం | గణితము | గణితము పేపరు - 1 | గణితము | గణితము పేపరు - 2 |
| 13-10-2014 సోమవారం | సామాన్య శాస్త్రం, 8వ తరగతికి సామాన్యశాస్త్రం పేపరు -1 | సామాన్య శాస్త్రం పేపరు -1, 9వ తరగతికి సామాన్య శాస్త్రం పేపరు -1 | సామాన్య శాస్త్రం పేపరు 9వ తరగతికి సామాన్యశాస్త్రం పేపరు-2 | సామాన్యశాస్త్రం పేపరు-2, 8వ తరగతికి సామాన్యశాస్త్రం పేపరు-2 |
| 14-10-2014 మంగళవారం | సాంఘీక శాస్త్రం | సాంఘీక శాస్త్రం పేపరు-1 | సాంఘీక శాస్త్రం | సాంఘీక శాస్త్రం పేపరు-2 |

పై పరీక్షలకు 2014-2015 విద్యా సంవత్సరపు క్యాలెండర్ పట్టిక ప్రకారం ఆగష్టు నెలాఖరు వరకు గల సిలబస్ నుండి మాత్రమే ప్రశ్నాపత్రములు ఇవ్వబడును. వృత్తి విద్యా కోర్సుల ప్రశ్నాపత్రములు మీ పాఠశాల స్థాయిలోనే తయారు చేసుకోవలెను. 6, 7, 8వ తరగతుల విద్యార్థులకు పరీక్షా సమయం 3 గంటలు మరియు 9, 10వ తరగతి విద్యార్థులకు పరీక్షా సమయం 2.30 గంటలు మాత్రమే.

**ప్రభుత్వ, జిల్లా పరిషత్, మండల పరిషత్, మున్సిపల్, ట్రైబల్ మరియు ఎయిడెడ్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు 6, 7, 8వ తరగతులకు సంబంధించిన ప్రశ్నాపత్రములు సంబంధిత స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ వారి వద్ద నుండి తీసుకొనవలెను.**

**ప్రశ్నాపత్రములు ఈ దిగువున తెలిపిన పేపర్లననుసరించి ఉండును.**

1. 6, 7 మరియు 8 తరగతులు:- నిరంతర సమగ్ర మూల్యాంకనం విధానంలో (సి.సి.ఇ) మాదిరిగా ఉండును.
2. 9 మరియు 10వ తరగతులు:- www.deowg.org వెబ్‌సైట్ నందు గల 10వ తరగతి నమూనా ప్రశ్నాపత్రముల మాదిరిగా ఉండును.
3. 6 నుండి 10వ తరగతుల కాంపోజిట్ సంస్కృతం, కాంపోజిట్ తెలుగు మరియు మెయిన్ లాంగ్వేజ్ సంస్కృతములకు ప్రశ్నాపత్రములు 2012 సెప్టెంబర్‌లో జరిగిన త్రైమాసిక ప్రశ్నాపత్రముల మాదిరిగా ఉండును.:

ప్రశ్నాపత్రముల పంపిణీ కేంద్రముల (డిస్ట్రిబ్యూషన్ సెంటర్స్) పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ది.04-10-2014న ప్రశ్నాపత్రములను సరఫరా చేయబడును.

కావున జిల్లాలోని అందరు ప్రధానోపాధ్యాయులు ప్రశ్నాపత్రములను ది.06-10-2014వ తేదీన ఉదయం 10.00 గం.ల నుండి సంబంధిత పంపిణీ కేంద్రముల నుండి అధీకృత పత్రము ఇచ్చి తీసుకొనవలెను. ప్రశ్నాపత్రములు తీసుకొనిన అనంతరం మీ స్టాకు రిజిష్టరునందు పై కాల నిర్ణయ పట్టిక ప్రకారం నమోదు చేయవలెను. ప్రశ్నాపత్రములు తగ్గినచో అధీకృత పత్రముతో కార్యదర్శి, జిల్లా ఉమ్మడి పరీక్షల నిర్వహణ సంస్థ, ఏలూరు వారిని సంప్రదించి పొందవచ్చును. జిల్లాలోని గుర్తింపు పొందిన అన్ని పాఠశాలలు పై కాలనిర్ణయ పట్టిక ప్రకారమే జరుపవలెను. అట్లు జరుపని పాఠశాలల ప్రధానోపాధ్యాయుల పై శాఖాపరమైన చర్యలు తీసుకొనబడును.

జిల్లాలోని ఉపవిద్యాశాఖాధికారులు, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ (అర్బన్), మండల విద్యాశాఖాధికారులు మరియు ఉమ్మడి పరీక్షల నిర్వహణ సంస్థ సభ్యులు కూడా తమ పరిధిలోని అన్ని పాఠశాలలను పరీక్షలు జరుగు సమయంలో తనిఖీ చేయవలెను.

విద్యార్థుల సమాధాన పత్రములు మూల్యాంకనము చేసిన తదుపరి ఫలితములను సంబంధిత ఉపవిద్యాశాఖాధికారులకు ది.20-10-2014వ తేదీలోగా అందజేయవలెను. దసరా సెలవులు ది.26-09-2014వ తేదీ నుండి ది.06-10-2014వ తేదీ వరకు. పాఠశాలలు పునఃప్రారంభం ది.07-10-2014 అనగా మంగళవారం

(ఆర్.వరనరసింహారావు)
చైర్మన్, జిల్లా ఉమ్మడి పరీక్షల నిర్వహణ సంస్థ,
పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు.

ఈ ప్రతిని జిల్లాలోని ప్రాజెక్టు ఆఫీసర్, యస్.యస్.ఎ., ప్రాజెక్టు ఆఫీసర్, ఐటిడిఎ, ఉప విద్యాశాఖాధికారులకు, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్(అర్బన్)కు, మండల విద్యాశాఖాధికారులకు, ప్రభుత్వ పరీక్షల సహాయ కమీషనర్‌కు, మున్సిపల్ కమీషనర్‌లకు మరియు ఉన్నత, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పంపడమైనది.